


# కరపత్రం

SINCE 2014


ఆదివారం జనవరి 19 2025 | సంపుటి :0 | సంచిక : 98 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు: 4

## అప్పుడే పుట్టిన చిన్నారికి సీపీఆర్ చేసి కాపాడిన 108 సిబ్బంది



మెదక్: అప్పుడే పుట్టిన చిన్నారికి సీపీఆర్ చేసి 108 సిబ్బంది కాపాడారు. మెదక్ ప్రభుత్వ ఆస్పత్రిలో జన్మించిన చిన్నారికి శ్వాస అందలేదు. దీంతో చిన్నారిని హైదరాబాద్‌కు తరలించాలని వైద్యులు సూచించారు.

2 లో



2 లో

## 65 లక్షల కుటుంబాలకు పైగా ఆస్తి కార్డులు.. వర్చువల్‌గా అందించిన ప్రధాని

# సింగపూర్‌లో బిజీగా సీఎం రేవంత్

సింగపూర్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సింగపూర్ వాణిజ్య, పర్యావరణ మంత్రి గ్రేస్ ఫు హైయిన్‌తో భేటీ అయింది. తెలంగాణతో వివిధ రంగాలలో సింగపూర్ ప్రభుత్వ భాగస్వామ్యంపై ఈ సందర్భంగా చర్చలు జరిపారు. ముఖ్యమంత్రితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు ఈ చర్చల్లో పాల్గొన్నారు. తెలంగాణకు పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను వివరించారు. ప్రధానంగా నగరాలు, పట్టణాల అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, నీటి వనరుల నిర్వహణ, నైపుణ్యాల అభివృద్ధి, స్పోర్ట్స్, సెమీ కండక్టర్ల తయారీ, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక రంగాలకు ఉన్న అనుకూలతలను వివరించారు. తెలంగాణ ప్రభుత్వానికి సహకారం అందించేందుకు సింగపూర్ మంత్రి గ్రేస్ ఫు హైయిన్ సానుకూలంగా స్పందించారు.

2 లో

### మంత్రి గ్రేస్ ఫు హైయిన్‌తో భేటీ
### తెలంగాణలో పెట్టుబడి అవకాశాలపై చర్చ





## పాత చట్టానికే కాంగ్రెస్ ప్రభుత్వం 'హైడ్రా' అని పేరు పెట్టింది: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఏడు నెలలుగా జీహెచ్ఎంసీ పరిధిలోని వీధిలైట్ల నిర్వహణకు నిధుల కొరత ఉందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణను అప్పుల రాష్ట్రంగా చేస్తే.. అదే విధానాన్ని కాంగ్రెస్ కొనసాగిస్తోందని విమర్శించారు. చెరువుల కబ్జాను అరికట్టే చట్టం గతంలో కూడా ఉందని.. పాత చట్టానికే కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా అని పేరు పెట్టిందన్నారు. మెట్రో రెండో దశకు కేంద్ర ప్రభుత్వం సాయం చేస్తుందని.. అది తమ బాధ్యత అని స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు ఒక్క భాజపాకు మాత్రమే ఉందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

2 లో

# ఎన్టీఆర్ ఘాట్ వద్ద బాలకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్ నివాళి

హైదరాబాద్: ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నందమూరి బాలకృష్ణ , రామకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్ , కల్యాణ్ రామ్ హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళి అర్పించారు. నటుడిగా, నాయకుడిగా, సీఎంగా ఆయన చేసిన సేవలను గుర్తుచేశారు. నేడు ఏపీ మంత్రి నారా లోకేశ్ తదితరులు ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళి అర్పించనున్నారు. ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు. బసవతారకం ఆసుపత్రిలో నందమూరి బాలకృష్ణ ఎన్టీఆర్‌కు నివాళి అర్పించనున్నారు.



ఎన్టీఆర్ లాంటి వారికి మరణం ఉండదు: నందమూరి బాలకృష్ణ

నటనలో ప్రయోగాలు చేసిన నటనా ప్రావీణ్యుడు ఎన్టీఆర్ అని నందమూరి బాలకృష్ణ తెలిపారు. ఆయన విప్లవాన్ని తీసుకొచ్చారని అన్నారు. కష్టజీవుల కన్నీళ్లు, అన్నార్తుల ఆకలి నుంచి తెదేపా పుట్టిందని చెప్పారు. పేదలకు ఉపయోగపడే పథకాలను ఎన్టీఆర్ ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. ఆయన అంటేనే నటనకు నిర్వచనం.. నవరసాలకు అలంకారమని కొనియాడారు. ఆయన ఒక వర్సిటీ.. జాతికి మార్గదర్శకమని చెప్పారు. ఎన్టీఆర్ లాంటి వారికి మరణం ఉండదని పేర్కొన్నారు.

"ఎన్టీఆర్ అంటే యువతకు ఆదర్శం. నాడు 330కి పైగా తాలూకాలను.. 1000కి పైగా మండలాలుగా విభజించి పాలనను సులభతరం చేశారు. రెండు రూపాయలకు కిలో బియ్యం తీసుకొచ్చారు. పేదలకు పక్కా ఇళ్లు నిర్మించారు. తెలుగువారి గుండెల్లో ఆయన చిరస్మరణీయంగా నిలిచిపోయారు. యువత, డాక్టర్లు, ఇంజినీర్లను ఎంతోమందిని ఎన్టీఆర్ రాజకీయాల్లోకి తీసుకువచ్చారు" అని బాలకృష్ణ తెలిపారు.

తెలుగువారి ఆత్మగౌరవం కోసం తెదేపాను స్థాపించారని నందమూరి రామకృష్ణ అన్నారు. 9 నెలల్లోనే తెలుగు ప్రజలు ఎన్టీఆర్‌ను సీఎం చేశారని చెప్పారు. ప్రాంతాలు వేరైనా తెలుగువారంతా ఒకటేనని ఆయన చాటారన్నారు.





# సింగపూర్ పర్యటన..

### సెమీ కండక్టర్ అసోసియేషన్‌తో సమావేశమైన శ్రీధర్‌బాబు

**సింగపూర్ పర్యటనలో ఉన్న తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు సెమీకండక్టర్ అసోసియేషన్‌తో సమావేశమయ్యారు. ఆ పరిశ్రమల ప్రతినిధులతో చర్చించారు. రాష్ట్రంలో పెట్టుబడి అవకాశాలపై వివిధ సంస్థల ప్రతినిధులతో మాట్లాడారు.**



2 లో

సమావేశంలో ఎస్ఎస్ఐఏ ఛైర్మన్ బ్రియాన్ టాన్, వైస్‌ఛైర్మన్ టాన్ యూ కాంగ్ పాల్గొన్నారు. తెలంగాణాలో సెమీకండక్టర్ పరిశ్రమ ఏర్పాటుకు అనుకూలమైన పరిస్థితులను శ్రీధర్‌బాబు వివరించారు. రాష్ట్రంలో ఉన్న పారిశ్రామిక వాతావరణం, ప్రపంచ పెట్టుబడిదారులకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలను తెలియజేశారు.

## ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా ప్రజాసేవకు అందరికంటే ముందుంటాం: నారా భువనేశ్వరి



2 లో

హైదరాబాద్: ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహా నటుడు ఎన్టీఆర్ అని నారా భువనేశ్వరి అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో ఆమె నివాళి అర్పించి మాట్లాడారు. రాజకీయ రంగంలో ఆయన చెరగని ముద్ర వేశారన్నారు.

## తెలంగాణలో హామీలు అమలు చేశామని దిల్లీలో అబద్ధాల ప్రచారం: హరీశ్‌రావు



హైదరాబాద్: ఒకటో తేదీనే వేతనాలు చెల్లిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వానికి చిరు ఉద్యోగుల కష్టాలు కనిపించకపోవడం దురదృష్టకరమని మాజీ మంత్రి హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేశామని దిల్లీకి వెళ్లి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని

2 లో

కరపత్రం
తెలుగు దిన పత్రిక
ఆదివారం జనవరి 19 2025

## సంపాదకీయం

### పని, జీవితం.. సమతుల్యత ఎలా?

ఆలోచించేలా నన్ను ప్రేరేపించే లేదా రెచ్చగొట్టే వాళ్లను నేను అభిమానిస్తాను. వారి అభిప్రాయాలలో కొన్నిటిని నేను అంగీకరించకపోవచ్చు గాని అవి నన్ను నా ఆలోచనల నుంచి విరామం తీసుకుని మననశీలమయ్యేలా, పునరాలోచించేలా చేసినందుకు నేను సంతోషపడతాను. అలా ఆలోచనలు పురిగొల్పే వాళ్లు మన దరిదాపుల్లో ఎంతో మంది ఉండరు. ఎన్.ఆర్. నారాయణమూర్తి (ఎన్ఆర్ఎన్), ఎస్.ఎన్. సుబ్రహ్మణ్యన్ (ఎస్ఎన్ఎస్) లాంటి విజ్ఞులు ఉన్నందుకు వారికి మనం కృతజ్ఞతాబద్ధులమవాలి. మన సమాజంలో, విశాల ప్రపంచంలో తమ సమున్నత స్థానాలను సొంతంగా సముపార్జించుకున్న వివేక శీలురు వారు. తమ సుదీర్ఘ, విలక్షణ వృత్తి జీవితాలలో తమ మనసులోని మాటలను సూటిగా చెప్పడాన్ని అలవరచుకున్న సుజనులు వారు. ఎన్ఆర్ఎన్, ఎస్ఎన్ఎస్ ఎప్పుడు ఏమి చెప్పినా ప్రజలు శ్రద్ధగా వింటారు, ప్రతిస్పందిస్తారు%– కొందరు కలహశీలంగా!

ఎన్ఆర్ఎన్, ఎస్ఎన్ఎస్ ఇరువురూ సంపదను వారసత్వంగా పొంద లేదు. అలా అని కూలీ లేదా వేతన భత్యాలు పొందే ఉద్యోగులు/పారిశ్రామిక కార్మికులూ కాదు. సమగ్ర, సమర్థ యోగ్యతలు ఉన్న వృత్తి నిపుణులు వారు. ఇంజినీర్లుగా జీవితాలను ప్రారంభించి మొదటి తరం వ్యవస్థాపకులుగా ఎదిగిన వారు. తమ తమ సంస్థల లాభాలలో వాటాలు ఉన్నవారు. ఆ వాటాలకు పూర్తిగా అర్హులైన వారు. వారి ప్రపంచ దృక్పథం 'వారసుల', 'ఉద్యోగుల' ప్రపంచ దృక్పథాలకు భిన్నమైనవి. పర్యవసానంగా పని – జీవితం సమ తౌల్యతపై వారి దృక్పథం కూడా భిన్నమైనది.

వారసులు అనేవారు అత్యున్నత స్థాయికి చేరేందుకు క్రింది స్థాయి నుంచి కష్టపడి పని చేయనక్కర లేదు. వారికి తెలుసు, అలాగే వ్యాపార జగత్తులోని ప్రతి ఒక్కరికీ తెలుసు– వారసులు ఏదో ఒక రోజున తమ సంస్థలో అత్యున్నత స్థాయికి చేరుకుంటారని. చాలా మంది వారసులు, పాత తరానికి చెందిన ఒక డజన్ కుటుంబాల వారు మినహా, సంపదనుగానీ, వ్యాపార విలువలను గానీ సృష్టించనివారేనని నేను భావిస్తున్నాను. దురదృష్టవశాత్తు అటువంటి వారసులలో కొంత మంది సమున్నత వ్యాపార విలువలు, సంపదను ధ్వంసం చేసినవారే. 1991కి పూర్వమూ, ఆ తరువాత అగ్రగామి పది దిగ్గజ వ్యాపార కుటుంబాల జాబితాలను పోల్చి చూడండి. మొదటి తరం వ్యవస్థాపకులలో అత్యధికులు అపూర్వ సంపద స్రష్టలే. ఇక కార్మికులు, ఉద్యోగుల విషయానికి వస్తే వారిలో అత్యధికులు నెలా నెలా వేతనభత్యాలు అందుకోవడం పట్ల సంతృప్తి చెందే వారే. వారి ప్రస్తుత హోదాను మించి ఉన్నత అంతస్థుకు చేరుకోవాలన్న ప్రగాఢ ఆకాంక్ష, ఆవశ్యక నైపుణ్యాలు లేనివారే. ఒక ఉద్యోగి ఒక వారంలో ఎన్ని గంటలపాటు పనిచేయాలన్న విషయమై ఎన్ఆర్ఎన్, ఎస్ఎన్ఎస్ వ్యాఖ్యలను విమర్శించినవారు చాలవరకు వారసులు, ఉద్యోగులుగా నేను గమనించాను.

వారానికి 70 గంటల పాటు పనిచేయాలని ఎన్ఆర్ఎన్ అన్నారు. వారానికి 90 గంటల పాటు పనిచేయాలని ఎస్ఎన్ఎస్ అన్నట్టు వార్తలు వెలువడ్డాయి. ఆ అభిప్రాయాలు వారి వారి దృక్పథాల నుంచి సరైనవేనని నేను భావిస్తున్నాను. ఎన్ఆర్ఎన్ ఇలా అన్నారు: "భారతదేశ ఉత్పాదక సామర్థ్యం ప్రపంచంలోనే చాలా తక్కువ.. కనుక మన యువజనులు 'ఇది నా దేశం, వారానికి 70 గంటలు పని చేయదలుచుకున్నాను అని తమకు తాము చెప్పుకోవాలి, సంకల్పించుకోవాలి'. నారాయణ మూర్తి వ్యాఖ్యలపై చాలా చర్చ జరిగింది. తీవ్ర విమర్శలు చెలరేగాయి. అయితే ఆయన వెనక్కి తగ్గ లేదు. ఒక ఎస్ఎన్ఎస్, ఎప్పుడు రికార్డు అయిందో తెలియని ఒక వీడియోలో ఇలా అన్నారు: 'ఆదివారాలూ కూడా మీ చేత పనిచేయించలేక పోతున్నందుకు నేను నిజంగా విచారిస్తున్నాను. అలా ఆదివారాలు కూడా మీ చేత పనిచేయించగలిగితే నేను చాలా సంతోషిస్తాను. నేను ఆదివారాలూ పని చేస్తుంటాను'.

పారిశ్రామిక కార్మికులకు 8 గంటల పనిదినం తొలుత జర్మనీలో 1918లో చట్టబద్ధమయింది. దరిమిలా 8 గంటలు శ్రమ, 8 గంటలు వినోదాలు (రిక్రియేషన్), 8 గంటలు విశ్రాంతి అన్నది ఒక విశ్వజనీన నియమయింది. వినోదాలకు రోజూ 8 గంటల సమయాన్ని వెచ్చించే వ్యక్తి ఒక్కరినీ నేను చూడలేదు. 'ఆహారం భుజించడం, బట్టలు ఉతుక్కోవడం, వ్యాయామం చేయడం, ఆటలు ఆడడం, సినిమాలు చూడడం, వార్తాపత్రికలు, పుస్తకాలు

## ఆర్ఎస్ఎస్ చీఫ్ వ్యాఖ్యలు
# రాజ్యాంగ విరుద్ధం: రాహుల్ గాంధీ



ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ స్వాతంత్ర్యంపై చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మండిపడ్డారు.

పట్నా: దేశ స్వాతంత్ర్యం విషయంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు. ఆయన రాజ్యాంగ విరుద్ధంగా వ్యాఖ్యానించారని మండిపడ్డారు. బిహార్ రాజధాని పట్నాలో జరిగిన 'సంవిధాన్ సురక్ష సమ్మేళన్' కార్యక్రమంలో పాల్గొన్న రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు.

"భాజపా, ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. అణగారిన వర్గాలను నిర్లక్ష్యం చేస్తున్నాయి. మైనారిటీ, దళితులు రాజకీయాల్లో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కానీ, వారికి ఎలాంటి అధికారాలు ఉండడం లేదు. ఆర్ఎస్ఎస్ సహా మరికొన్ని సంస్థలే దేశాన్ని నడుపుతున్నాయి. దేశ సంపద కొందరు పారిశ్రామిక వేత్తల చేతుల్లోనే ఉంది. భారత రాజ్యాంగం ఒక పుస్తకం మాత్రమే కాదని.. దళితులు ఎదుర్కొన్న అన్యాయాల గురించి అది మాట్లాడుతుంది" అని రాహుల్ పేర్కొన్నారు.

దేశ వ్యాప్తంగా కులగణన కచ్చితంగా అవసరమని.. ఇది అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తుందని రాహుల్ అన్నారు. కాగా.. ఇటీవల ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ స్వాతంత్ర్యం విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు. అయోధ్యలో రామమందిర ప్రతిష్ఠాపన రోజునే భారత్ నిజమైన స్వాతంత్ర్యాన్ని పొందిందన్నారు. శత్రువులతో భారత్ ఎన్నో శతాబ్దాల పాటు పోరాడిందని.. అయితే రామమందిర ఉద్యమం ఎవరినీ వ్యతిరేకించడానికి ప్రారంభించింది కాదన్నారు.

దేశం తనను తాను మేలుకొల్పుకోవడానికి చేసింది మాత్రమేనని అన్నారు. భారత్ తన కాళ్లపై నిలిచి ప్రపంచానికి మార్గం చూపుతుందని.. రామమందిర ప్రతిష్ఠాపన సందర్భంగా దేశంలో ఎలాంటి అసమ్మతి చోటు చేసుకోలేదన్నారు. ఈ వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. మోహన్ భాగవత్ రాజ్యాంగ విరుద్ధంగా మాట్లాడారని విమర్శించారు.

## ఆర్జీకర్ హత్యాచార ఘటన.. సంజయ్‌రాయ్ దోషి: తీర్పు వెలువరించిన కోర్టు

**కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. దీనిపై నేడు ప్రత్యేక న్యాయస్థానం తీర్పు వెలువరించింది.**




కోల్‌కతా: దేశవ్యాప్తంగా పెను సంచలనం రేపిన ఆర్జీకర్ ఆస్పత్రి వైద్యురాలిపై హత్యాచారం కేసులో కోల్‌కతాలోని సీల్దా కోర్టు శనివారం తీర్పు వెలువరించింది. ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్‌ను దోషిగా తేల్చింది. అతడికి జనవరి 20న శిక్ష ఖరారు చేయనుంది "నీకు శిక్ష తప్పదు. బాధితురాలిని నీవు చంపిన తీరుకు యావజ్జీవ కారాగార శిక్ష లేక మరణశిక్ష విధించవచ్చు. సోమవారం శిక్షఖరారు చేస్తాం" అని న్యాయమూర్తి అన్నారు. సీబీఐ సమర్పించిన ఆధారాల మేరకు సంజయ్‌ను కోర్టు దోషిగా తేల్చింది. తీర్పు నేపథ్యంలో భారీ భద్రత మధ్య సంజయ్‌ను కోర్టుకు తీసుకువచ్చారు. తాను ఏ తప్పూ చేయలేదని, తనను తప్పుడు కేసులో ఇరికించారని ఈ సందర్భంగా జడ్జికి సంజయ్ తెలిపాడు. అతనికి సోమవారం మాట్లాడే అవకాశం ఇస్తామని న్యాయమూర్తి వెల్లడించారు. ఈ తీర్పును తాను గౌరవిస్తున్నానని మృతురాలి తండ్రి కోర్టులో కన్నీటిపర్యంతమయ్యారు.

గతఏడాది ఆగస్టు 9వ తేదీ రాత్రి ఆర్జీకర్ ఆసుపత్రి సెమినార్ రూమ్‌లో ఒంటరిగా నిద్రిస్తున్న జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన తీవ్ర నిరసనలకు దారితీసింది. పశ్చిమ బెంగాల్ హైకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసును కోల్‌కతా పోలీసుల నుంచి సీబీఐ స్వీకరించి, విచారిస్తోంది. దీనిలో భాగంగా ప్రత్యేక కోర్టుకు అభియోగాలు సమర్పించింది. ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్ పేరును మాత్రమే ఛార్జ్‌షీట్‌లో చేర్చింది. సామూహిక అత్యాచారం విషయాన్ని అభియోగ పత్రంలో ప్రస్తావించలేదు. ఆసుపత్రి ఆవరణలోని సీసీటీవీలో నమోదైన దృశ్యాల ఆధారంగా సంజయ్‌ను ఆగస్టు 10న కోల్‌కతా పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

ఇక ఈ కేసులో ఆర్జీకర్ మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్, తాలా పోలీస్ స్టేషన్ మాజీ ఆఫీసర్ ఇన్ ఛార్జి అభిజిత్ మండల్‌ను అరెస్టు చేసింది. సాక్ష్యాలు తారుమారుచేశారన్న ఆరోపణలపై వారు అరెస్టు కాగా.. తర్వాత వారికి ప్రత్యేక న్యాయస్థానంలో బెయిల్ లభించింది. వారు అరెస్టయిన దగ్గరినుంచి 90 రోజుల్లో అనుబంధ ఛార్జ్‌షీట్‌ను ఫైల్ చేయకపోవడంతో ఈ బెయిల్ లభించింది. ఇదిలా ఉంటే.. తీర్పు నేపథ్యంలో కోర్టు వద్ద భారీగా భద్రతాసిబ్బందిని మోహరించారు.

## ఆర్జీకర్ హత్యాచార ఘటన.. సంజయ్‌రాయ్ దోషి: తీర్పు వెలువరించిన కోర్టు

కోల్‌కతా: దేశవ్యాప్తంగా పెను సంచలనం రేపిన ఆర్జీకర్ ఆస్పత్రి వైద్యురాలిపై హత్యాచారం కేసులో కోల్‌కతాలోని సీల్దా కోర్టు శనివారం తీర్పు వెలువరించింది. ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్‌ను దోషిగా తేల్చింది. అతడికి జనవరి 20న శిక్ష ఖరారు చేయనుంది .

"నీకు శిక్ష తప్పదు. బాధితురాలిని నీవు చంపిన తీరుకు యావజ్జీవ కారాగార శిక్ష లేక మరణశిక్ష విధించవచ్చు. సోమవారం శిక్షఖరారు చేస్తాం" అని న్యాయమూర్తి అన్నారు. సీబీఐ సమర్పించిన ఆధారాల మేరకు సంజయ్‌ను కోర్టు దోషిగా తేల్చింది. తీర్పు నేపథ్యంలో భారీ భద్రత మధ్య సంజయ్‌ను కోర్టుకు తీసుకువచ్చారు. తాను ఏ తప్పూ చేయలేదని, తనను తప్పుడు కేసులో ఇరికించారని ఈ సందర్భంగా జడ్జికి సంజయ్ తెలిపాడు. అతనికి సోమవారం మాట్లాడే అవకాశం ఇస్తామని న్యాయమూర్తి వెల్లడించారు. ఈ తీర్పును తాను గౌరవిస్తున్నానని మృతురాలి తండ్రి కోర్టులో కన్నీటిపర్యంతమయ్యారు.

గతఏడాది ఆగస్టు 9వ తేదీ రాత్రి ఆర్జీకర్ ఆసుపత్రి సెమినార్ రూమ్‌లో ఒంటరిగా నిద్రిస్తున్న జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన తీవ్ర నిరసనలకు దారితీసింది. పశ్చిమ బెంగాల్ హైకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసును కోల్‌కతా పోలీసుల నుంచి సీబీఐ స్వీకరించి, విచారిస్తోంది. దీనిలో భాగంగా ప్రత్యేక కోర్టుకు అభియోగాలు సమర్పించింది. ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్ పేరును మాత్రమే ఛార్జ్‌షీట్‌లో చేర్చింది. సామూహిక అత్యాచారం విషయాన్ని అభియోగ పత్రంలో ప్రస్తావించలేదు. ఆసుపత్రి ఆవరణలోని సీసీటీవీలో నమోదైన దృశ్యాల ఆధారంగా సంజయ్‌ను ఆగస్టు 10న కోల్‌కతా పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

ఇక ఈ కేసులో ఆర్జీకర్ మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్, తాలా పోలీస్ స్టేషన్ మాజీ ఆఫీసర్ ఇన్ ఛార్జి అభిజిత్ మండల్‌ను అరెస్టు చేసింది. సాక్ష్యాలు తారుమారుచేశారన్న ఆరోపణలపై వారు అరెస్టు కాగా.. తర్వాత వారికి ప్రత్యేక న్యాయస్థానంలో బెయిల్ లభించింది. వారు అరెస్టయిన దగ్గరినుంచి 90 రోజుల్లో అనుబంధ ఛార్జ్‌షీట్‌ను ఫైల్ చేయకపోవడంతో ఈ బెయిల్ లభించింది. ఇదిలా ఉంటే.. తీర్పు నేపథ్యంలో కోర్టు వద్ద భారీగా భద్రతాసిబ్బందిని మోహరించారు.




## సింగపూర్ పర్యటన..

### సెమీ కండక్టర్ అసోసియేషన్‌తో సమావేశమైన శ్రీధర్‌బాబు

మొదటిపేజీ తరువాయి

ప్రపంచ వ్యాప్తంగా సెమీకండక్టర్ పరిశ్రమ వేగంగా విస్తరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో, తెలంగాణ రాష్ట్రం కీలకమైన కేంద్రంగా నిలుస్తుందని మంత్రి తెలిపారు. ఎస్ఎస్ఐఏ ప్రతినిధులను తెలంగాణ రాష్ట్రానికి ఆహ్వానించారు. దీనిపై వారు సానుకూలంగా స్పందించారు. ఈ ఏడాది చివర్లో హైదరాబాద్ వస్తామని తెలిపారు.

అంతకుముందు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం సింగపూర్ దేశ పర్యావరణ శాఖ మంత్రి గ్రేస్ ఫూ హైయిన్‌తో సమావేశమైంది. తెలంగాణలో ఉన్న అపార పెట్టుబడి అవకాశాలు, భాగస్వామ్యాలపై ఈ సమావేశంలో ఇరుపక్షాల మధ్య విస్తృత చర్చలు జరిగాయి. పట్టణాభివృద్ధి ప్రణాళికలు, మౌలిక సదుపాయాల కల్పన, నీటి వనరులు – నిర్వహణ, నైపుణ్యాల అభివృద్ధి, క్రీడలు, సెమీ కండక్టర్లు తయారీ సహా వివిధ రంగాల్లో తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, భాగస్వామ్యాలపై చర్చలు సానుకూల వాతావరణంలో జరిగాయి.

## తెలంగాణలో హామీలు అమలు చేశామని దిల్లీలో అబద్ధాల ప్రచారం: హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో వేతనాలు అందక ఉద్యోగులు రోడ్డెక్కుతున్న దుస్థితి నెలకొందని ఆక్షేపించారు. నాలుగు నెలలుగా పంచాయతీ కార్మికులకు, మూడు నెలలుగా ఉపాధిహామీ ఉద్యోగులు, పారిశుద్ధ్య కార్మికులు వేతనాలు అందక ఇబ్బంది పడుతున్నారన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు అన్ని జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి ఉన్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. నెలలు గడిచినా వేతనాలు రాకపోవడంతో కుటుంబ పోషణ భారమై, అప్పులపాలవుతున్నారన్నారు. తన కుర్చీని కాపాడుకోవడం కోసం దిల్లీకి చక్కర్లు కొట్టడం, విదేశాల నుంచి రూ. వేల కోట్ల పెట్టుబడులు తెస్తున్నామనే ప్రచారం చేసుకోవడం మానేసి పాలనపై దృష్టి పెట్టాలని సూచించారు. ఇప్పటికైనా చిరు ఉద్యోగులందరికీ సకాలంలో వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

## ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా ప్రజాసేవకు అందరికంటే ముందుంటాం: నారా భువనేశ్వరి

మొదటిపేజీ తరువాయి

ఎన్టీఆర్ ప్రజలకు చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివన్నారు. ఆయన సేవలను ముందుకు తీసుకెళ్లేందుకు ఎన్టీఆర్ ట్రస్టును ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. దీని ద్వారా పలు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.

"ఎన్టీఆర్ సిద్ధాంతాలను ట్రస్టు పాటిస్తోంది. ఆయన వర్ధంతికి ఏటా లెజెండరీ బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహిస్తున్నాం. మీరు ఇచ్చే ప్రతి రక్తపు బొట్టు.. మరొకరి జీవితంలో సంతోషాన్ని ఇస్తుంది. నాటి నుంచి నేటి వరకు ట్రస్టుకు 8.70 లక్షల మంది రక్తదానం చేశారు. తలసేమియా వ్యాధిగ్రస్తులకు, ప్రభుత్వ ఆసుపత్రులకు రక్తాన్ని అందించాం. చర్లపల్లి ఎన్టీఆర్ ట్రస్టు స్కూల్‌లో ఉచిత విద్య, వసతి, భోజనం కల్పిస్తున్నాం. మెరిట్ స్టూడెంట్లకు స్కాలర్‌షిప్స్ ఇస్తున్నాం. ట్రస్టు ద్వారా ప్రజాసేవకు అందరికంటే ముందుంటాం. తుపాన్లు, కొవిడ్ సమయాల్లో అనేక సేవలు అందించాం" అని నారా భువనేశ్వరి తెలిపారు.

## అప్పుడే పుట్టిన చిన్నారికి సీపీఆర్ చేసి కాపాడిన 108 సిబ్బంది

మొదటిపేజీ తరువాయి

నీలోఫర్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గంమధ్యలో చిన్నారి గుండె ఆగింది. వెంటనే 108 సిబ్బంది స్పందించి సీపీఆర్ చేశారు. పైలట్ నవీన్, ఈఎంటీ రాజు సీపీఆర్ చేసి చిన్నారి ప్రాణాలు కాపాడారు. ఈ సందర్భంగా 108 సిబ్బందిని పలువురు ప్రశంసిస్తున్నారు.

## 65 లక్షల కుటుంబాలకు పైగా ఆస్తి కార్డులు.. వర్చువల్‌గా అందించిన ప్రధాని

మొదటిపేజీ తరువాయి



స్వామిత్వ పథకం కింద 65 లక్షల కుటుంబాలకు పైగా ప్రధాని మోదీ ఆస్తి కార్డులను అందించారు.

దిల్లీ: సర్వే ఆఫ్ విలేజెస్ అండ్ మ్యాపింగ్ విత్ ఇంప్రూవైజ్‌డ్ టెక్నాలజీ ఇన్ విలేజ్ ఏరియాస్ పథకం కింద ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజలకు ఆస్తి కార్డులను పంపిణీ చేశారు. శనివారం వర్చువల్ విధానంలో ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. దాదాపు 65 లక్షల మందికి పైగా కార్డులు అందించారు. ఈ పథకం కింద దేశంలోని 10 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లోని 230 జిల్లాల్లోని లబ్ధిదారులు కార్డులు అందుకున్నారు.

గ్రామీణ ప్రజలకు సాధికారికత కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం స్వామిత్వ పథకాన్ని ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. నేడు మొత్తం 50 వేల గ్రామాల్లోని లబ్ధిదారులకు ఈ పథకం కింద ప్రయోజనం చేకూరింది. ఈసందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారిని ఉద్దేశించి ప్రధాని ప్రసంగించారు. "ఈ రోజు చారిత్రాత్మకమైన రోజు. ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్ ముఖ్యమంత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. లక్షలాది మంది ఈ పథకం ప్రయోజనాలు పొందుతున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారికి కృతజ్ఞతలు. లబ్ధిదారులకు నా అభినందనలు" అని ప్రధాని పేర్కొన్నారు.

"ఐదేళ్ల క్రితం కేంద్రం ఈ పథకాన్ని ప్రారంభించింది. ఇన్నేళ్లలో 1.5 కోట్ల మందికి స్వామిత్వ ఆస్తి కార్డులు పంపిణీ చేశాం. ఈ రోజు మరో 65 లక్షల కుటుంబాలు ఈ కార్డులను పొందాయి. దీంతో గ్రామాల్లోని 2.25 కోట్ల మంది తమ ఇంటికి సంబంధించిన శాశ్వత ఆస్తి కార్డులను పొందారు" అని ప్రధాని తెలిపారు. అనంతరం రాజస్థాన్‌లోని శ్రీగంగానగర్‌కు చెందిన లబ్ధిదారులతో ప్రధాని మోదీ మాట్లాడారు.

# సినిమాలను తలపిస్తున్న డ్రగ్స్ మాఫియా పై ఎత్తులతో అడ్డుకట్ట వేస్తున్న పోలీసులు

**సిటీ బ్యూరో తో కలిసి కరుణాకర్ మల్లిగారి**

హైద్రాబాద్ ను కమ్ముకున్న డ్రగ్స్ ఉచ్చును ఎస్ టి ఎఫ్ అధికారులు, పోలీసులు,ఎక్సైజ్ అధికారులు ఉమ్మడిగా చేధిస్తున్నారు.పోయిన సంవత్సరం నవంబర్ డిసెంబర్ నెలలో హైదరాబాద్ తో పాటు జిల్లాల్లో ఎందరో గంజాయి వ్యాపారులను పోలీసులు వలపన్ని పట్టుకున్నారు.హైద్రాబాద్ దూల్పేట కు చెందిన లేడీ డాన్ అంగూర్ బాయి ను పోలీసులు వలపన్ని పట్టుకున్నారు.హైద్రాబాద్ తో పాటు జిల్లాలకు ఈమె గంజాయిని సరఫరా చేసేది.ఆసిఫ్ నగర్, దూల్పేట, మంగళ్ హాట్, గౌరారం పోలీసు స్టేషన్లలో దాదాపు 20 కేసులు ఉన్నా, తప్పించుకు తిరుగుతూ ఈమె అంతర్ రాష్ట్రీయ డ్రగ్స్ వ్యాపారంలో ఆరితేరింది. ఈమె డ్రగ్స్ వ్యాపారంలో కోట్లకు కోట్లు సంపాదించింది.పోయిన డిసెంబర్ 2024 లో నేరేడు మెట్ పోలీసులు,ఎస్టీఎఫ్ కలిసి ఆమెను పట్టుకొని జైలుకు పంపించారు.ఇప్పుడు ఇదే నేరేడు మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాచకొండ పోలీసులు ఇద్దరు అంతర్ రాష్ట్రీయ డ్రగ్స్ స్మగ్లర్లను అరెస్ట్ చేసారు.నిందితుల నుంచి 190 గ్రాముల హెరాయిన్, ద్విచక్రవాహనం, మొబైల్స్ సహా ఇతర వస్తువులు స్వాధీనం చేసుకున్నారు.

వీటి మొత్తం విలువ రూ.23 లక్షలు ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు.పుష్ప సినిమాలో కేవలం ఎర్రచందనం స్మగ్లింగ్ గురించి చూపిస్తే, బయట మాత్రం గంజాయి, డ్రగ్స్, డబ్బులు,




బంగారం.. ఇలా ఒకటేమిటీ స్మగ్లింగ్ చేసే అవకాశమున్న ప్రతి ఐటెంను, ఛాన్స్ ఉన్న ఏ మార్గాన్ని వదలకుండా తరలిస్తున్నారు. పోలీసులు డేగ కన్నేసి పట్టుకుని వెలుగులోకి తీసుకొస్తుంటే.. ఆశ్చర్య పోవడం జనం వంతు అవుతున్నది.అయితే పట్టుకున్న డ్రగ్స్ విలువ 23 లక్షలంటే కాస్త చిన్న మొత్తమే అయినప్పటికీ.. సరుకును సరఫరా చేస్తున్న విధానం, ఈ స్మగ్లర్ల ఐడియాలు నివ్వెరపోయేలా చేస్తున్నాయి. ఈ కేసుకు సంబంధించిన వివరాలను రాచకొండ సీపీ సుధీర్ బాబు మీడియాకు వివరించారు. రాజస్థాన్‌కు చెందిన మహేష్, మహిపాల్ అనే ఇద్దరు అంతరాష్ట్ర నిందితులు.. హైదరాబాద్‌లో అధిక ధరలకు హెరాయిన్ విక్రయిస్తున్నారని సీపీ సుధీర్ బాబు వెల్లడించారు.నిందితులిద్దరూ రాజస్థాన్‌కి చెందినవారైనా నేరేడ్‌మెట్ ప్రాంతంలో స్థిరపడ్డారు.వినియోగదారులకు డ్రగ్స్ చేరవేయడంలో రకరకాల మార్గాలు వెతుక్కుంటున్నారు. నిందితులు గ్యాస్ సిలిండర్ రిపేర్లు చేసే వారిగా పనిచేస్తున్నారు.గ్యాస్ రిపేర్‌కి సంబంధించిన పరికరాల్లో ప్యాక్ చేసి డ్రగ్స్ సరఫరా చేస్తున్నారు. అది కూడా, ఎవరికీ కొంచెం కూడా అనుమానం రాకుండా.గ్యాస్ సిలిండర్ వాల్వ్‌లలో ప్యాక్ చేసి విక్రయిస్తుండటం గమనార్హం.కేవలం ఇదే కాదు.. ఓలా, ఊబర్, ర్యాపిడో లాంటి మార్గాల ద్వారా కూడా మాదకద్రవ్యాలను కస్టమర్లకు చేరవేస్తున్నట్టు సీపీ తెలిపారు. 200 గ్రాముల హెరాయిన్ లక్ష రూపాయలకు కొనుగోలు చేసి, దానిని దాదాపు రూ. 23 నుంచి 25 లక్షల వరకు విక్రయిస్తున్నట్టు తెలిపారు.రాజస్థాన్‌కు చెందిన శంషుద్దీన్ అనే డ్రగ్ పెడ్లర్ నుంచి నిందితులు డ్రగ్స్ కొనుగోలు చేస్తున్నట్టు సీపీ సుధీర్ బాబు వివరించారు.మేడ్చల్ లోని ఒక డాబాలో గతంలో మత్తు పదార్థాలు,డ్రగ్స్ పట్టుబడిన విషయం కూడా ఈ డ్రగ్స్ మాఫియా నెట్ వర్క్ విస్తృతి ని తెలియజేస్తున్నది.ఇతర జిల్లాలనుండి చదువుకోవడానికి మేడ్చల్ చుట్టు పక్కల కాలేజీలకు వస్తున్న విద్యార్థులను ఈ డ్రగ్స్ మాఫియా లక్ష్యంగా చేసుకొన్నదని వార్తలు వినిపిస్తున్నాయి.పిల్లలు,విద్యార్థులు,యువకులు ఈ మాఫియా ఉచ్చులో పడకుండా చూడాల్సిన భాధ్యత ప్రతి తల్లిదండ్రుల పైనా ఉన్నది.ఈ డ్రగ్స్ మాఫియా వ్యక్తుల గురించి ఎలాంటి సమాచారం ఉన్నా పోలీసులకు సమాచారం అందించాలి.డ్రగ్స్ వ్యాపారాన్ని అరికట్టే భాధ్యత కేవల పోలీసులది మాత్రమే కాదు. ఇది ప్రజలందరి సమిష్టి బాధ్యత.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం...



**- అభివృద్ధి పనులను ప్రారంభించిన మాజీ జెడ్పిటిసి**
**- శ్రీనివాస్ గౌడ్....**

**కరపత్రం శంకరపట్నం జనవరి 18**
గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని మాజీ జెడ్పిటిసి టిపిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస గౌడ్ అన్నారు. శనివారం కరీంనగర్ జిల్లా ,మానకొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండలంలోని మెట్టుపల్లి గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ జడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్ భూమి పూజ కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్గము ఎమ్మెల్యేలు అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతూ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నిధులు విడుదల చేస్తున్నారని అందులో భాగంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు విడుదల చేస్తున్నారని, మండలంలో అన్ని గ్రామాల మధ్య లక్ష్యంగా అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడంతో గ్రామాల్లో సిసి రోడ్లు ఇతర అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ ,గ్రామ శాఖ అధ్యక్షులు గొట్టే మధు, మానకొండూరు నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షారుక్, సీనియర్ నాయకులు బొమ్మెడ గట్టయ్య, గ్రామ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# అక్రమ పట్టాలు చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోండని తహసిల్దార్ కు వినతి

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట జనవరి 18**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం కోరపల్లి వెంకటేశ్వర పల్లె గ్రామంలోని పేద దళితుల భూమి అన్యాయంగా అక్రమంగా గతంలోని సాధాబాయినామా ధరణి వచ్చిన క్రమంలో అక్రమంగా 13 బి లు సృష్టించి దాదాపు 20 నుండి 30 ఎకరాల భూమిని బోయిని సమ్మయ్య అనే వ్యక్తి తాను 20 సంవత్సరాలు నుండి ఇదే పనిగా పెట్టుకొని పేదల భూములను వారి తెలియకుండా 13 బీ లు తయారుచేసి ఇన్ని రోజులు ఈ అక్రమ పట్టాల ద్వారా రైతుబంధు పొందుతూ ఇదే భూములను రియల్ ఎస్టేట్లో వ్యాపారులకు అమ్మే పనిగా పెట్టుకొని పేద దళితులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడు కోరపల్లి వెంకటేశ్వర పల్లెలోని దళితులు




కాయ కష్టం చేసి గతంలో దొరలు భూస్వాముల దగ్గర నుండి కొనుగోలు చేసి వీళ్ళు పట్టా ఎలా చేసుకోవాలో తెలియక కేవలం భూమి పై పంట పండించుకొని జీవనం కొనసాగిస్తున్నారు తాను తెలివిగా అధికారులను మచ్చిక చేసుకుని గతంలో ఏవైతే వ్యవసాయ భూములు ఆన్లైన్ కాకుండా పట్టాలు కాకుండా ఉన్నాయో వాటినే తన పనిగా పెట్టుకొని అనేక చోట్ల భూములను తనపై తన కుటుంబ సభ్యులపై అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకొని ఇట్టి భూములను చేతులు మారుస్తూ వ్యవహరిస్తున్నాడు దీని విషయంపై స్థానిక జమ్మికుంట తహసిల్దార్ గారికి ఇతని యొక్క భూభాదితులందరూ కలిసి ఒక మెమోరండఇవ్వడం జరిగింది.

# పొలిటికల్ పై ప్రెస్ విజయం



**- 50 పరుగుల తేడాతో ప్రెస్ జట్టు గెలుపు**
**- ఉత్కంఠగా సాగిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్**

**కరపత్రం రామగిరి ప్రతినిధి, జనవరి 18.**
ఉత్కంఠ భరితంగా సాగిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ లో పొలిటికల్ జట్టుపై రామగిరి పాత్రికేయుల టీం 50 పరుగుల తేడాతో విజయం సాధించింది. శనివారం ఉదయం సెంటర్ నరి కాలనీలోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో జరిగిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ లో మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు, శ్రీనుబాబు పాల్గొని ఆడటం ప్రత్యేకంగా నిలిచింది. తోలుతా తాసి గెలిచిన పొలిటికల్ టీం ఫిల్డింగ్ నీ ఎంచుకోగా, ఓపెనింగ్ నుండి పాత కేల టీం పరుగుల వరదను పారించి, పోలిక పొలిటికల్ టీం ఫీల్డర్లను పరుగులు పెట్టించారు. పాత్రికేయుల టీం మొత్తం 10 ఓవర్ లకు గాను 3 వికెట్ల నష్టానికి 115 పరుగులు చేయగా, తదుపరి బ్యాటింగ్ను ఆరంభించిన పొలిటికల్ టీం 10 ఓవర్లకు 7 వికెట్లు నష్టపోయి 66 పరుగులు తీశారు. బౌలింగ్లో పాత్రికేయల జట్టుకు చెందిన నేరెళ్ల ప్రదీప్ నాలుగు వికెట్లు తీయాగ, మ్యాచ్ లో అత్యుత్తమ 56 పరుగులు తీసిన గాజు రఘుపతి మ్యాన్ అఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నారు. గెలుపొందిన పాత్రికేయుల జట్టు క్రీడాకారులను ఈ సందర్బంగా దుద్దిళ్ళ శ్రీనుబాబు అభినందించారు.

# ఓ సి పి 2 రిలే ఏ కార్మికుల ఆధ్వర్యంలో నిత్యవసర సామాగ్రి పంపిణీ

**- మాజీ జడ్పీటీసీ జీవీఆర్ పిలుపుతో మానవత్వం చూపిన రిలే ఏ కార్మికులు**

**కరపత్రం రామగిరి ప్రతినిధి జనవరి 18**
కల్వచర్ల గ్రామానికి చెందిన చంద్రశేఖర నరేందర్ ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైనారు వారిది నిరుపేద కుటుంబం వారి ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు మరియు వారి భార్య లత కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తుంది. భర్త చనిపోయిన తర్వాత వారి పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. వీరి కుటుంబ పరిస్థితిని లయన్స్ ఆఫ్ సెంటినరీ కాలనీ డైరెక్టర్,మాజి జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి ఇట్టి విషయాన్ని ఓ సి పి లో పనిచేస్తున్న ఎంపటి శశి కుమార్ కు క్లబ్ మెంబర్ మేకల మారుతి ద్వారా వివరించగా వారు వారి యొక్క




మిత్రబృందంతో చర్చించి నిరుపేద కుటుంబానికి ఇలాగైనా సహాయం చేయాలని అందరు ఒక బృందంగా ఏర్పాటు చేసి ఏడు వేల విలువ గల నిత్యవసర వస్తువులను మరియు నడెం చందన్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా 2000 పిల్లల దుస్తులు కోసం ఆర్థిక సహాయం ఒసీపీ టు ,రిలే ఎ కార్మికులు ఆధ్వర్యంలో కుటుంబానికి అందజేయడం జరిగింది. అనంతరం మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ విషయం చెప్పగానే స్పందించిన ఓ సి పి టు రిలే ఏ కార్మికులకు లయన్స్ క్లబ్ తరుపున మరియు మా తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మీరు చేసిన ఈ సహాయం ఆ కుటుంబానికి ఎంతో ఆసరా అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వేము కనకయ్య , బిరం సంజీవ్,మర్రి సంతోష్,పిడుగు సురేష్, దోమ రమేష్ , ఇందురి భాస్కర్ రావు, అనవెన శ్రీనివాస్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో కాంగ్రెస్ నేత గోలి చంద్రారెడ్డి దుర్మరణం....

**- ప్రమాదస్థలిని సందర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి ..**
**కరపత్రం శంకరపట్నం జనవరి 18**
రోడ్డు ప్రమాదంలో కాంగ్రెస్ నేత మృతిచెందగా ప్రమాదంలో మృతి చెందిన కాంగ్రెస్ నేత గోలి చంద్రారెడ్డి మృతదేహాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సందర్శించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి వద్ద శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోలి చంద్రారెడ్డి (55) దుర్మరణం చెందారు. బైక్ పై వెళుతున్నప్పుడు కారు ఢీకొనడంతో ఆయన అక్కడికక్కడే మరణించారు. ఈ విషయం తెలిసిన వెంటనే మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హుటాహుటిన ప్రమాదస్థలికి చేరుకున్నారు. శోకసముద్రంలో మునిగిపోయిన చంద్రారెడ్డి కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చారు. అంతేకాకుండా చంద్రారెడ్డి ఆకస్మిక మృతిపట్ల ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అలాగే సత్వరమే శవపంచనామా జరిపించి పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేశారు.ప్రమాదస్థలిని సందర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధగోని లక్ష్మినారాయణగౌడ్, మోరపల్లి రమణారెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, వీరచంద్రారెడ్డి, తిరుపతి, నోముల అనిల్ తదితరులు ఉన్నారు.





# అర్హులందరికీ రేషన్ కార్డులు

**- గ్రామ సభల్లోనూ దరఖాస్తు తీసుకుంటాం**
**- రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ**
**- మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్**

**కరపత్రందినపత్రిక మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి. జనవరి 18**
మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో అర్హత ఉన్న వారందరికీ రేషన్ కార్డు అందజేస్తామని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు.రేషన్ కార్డు జారీకి సంబంధించి అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు కార్డులు అందజేస్తామని అన్నారు. గ్రామ సభల్లో, వార్డుల్లో, ప్రజాపాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తులు సమర్పించినా వాటిని పరిశీలించి అర్హులకు రేషన్ కార్డులు జారీ చేస్తామని పేర్కొన్నారు. ప్రజాపాలన ఫారములతో పాటు ఇచ్చిన దరఖాస్తులను కూడా పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. కుటుంబంలో విభజన అయినవారు కొత్త కార్డు కావాలని తీసుకున్న దరఖాస్తును కూడా పరిశీలిస్తామన్నారు. గతంలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను కూడా పరిశీలిస్తామని అన్నారు. ఇదివరకు ఎప్పుడూ దరఖాస్తుసమర్పించకపోయినా గ్రామా సభల్లో వార్డు సభల్లో వచ్చే అధికారులకు దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతం.



కరపత్రం
తెలుగు దిన పత్రిక
ఆదివారం జనవరి 19 2025

## పంతాటి అరవింద్ జన్మదిన సందర్భంగా శివాలయంలో అన్నదాన కార్యక్రమం



**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట జనవరి 18**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట విశ్వేశ్వర ఆలయం శివాలయం బొమ్మల గుడిలో ఆకుల చిన్న సాయి జన్మదినం పంతాటి అరవింద్ జన్మదినం సందర్భంగా శివాలయంలో నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు యాంసాని సురేష్ పొనగంటి మధు. పొనగంటి రాకేష్ (బ్రిక్స్ ) పుప్పాల అరవింద్. పొనగంటి సాయి. ఆకుల పెద్ద సాయి.తోట అఖిల్. న్యాకంటి . అవినాష్ కందుకూరి శ్రీనివాస్.ఆకుల వంశీ.తదితరులు పాల్గొన్నారు.



## బదిలీపై వెళుతున్న రవికుమార్ కు ఆత్మీయ వీడ్కోలు



**కరపత్రం రామగిరి ప్రతినిధి, జనవరి 18.**
రెండున్నర సంవత్సరాల పాటు మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో ఆఫీసు సూపరింటెండ్ గా పనిచేసి హైద్రాబాద్ యూనివర్శిటీకి బదిలీపై వెళుతున్న రవికుమార్ కు శనివారం ఆత్మీయ వీడ్కోలు పలికారు. కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో గజమాల, జ్ఞాపికలు, పూలమాలలు, శాలువాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కళాశాలలోని అన్ని విభాగాలకు చెందిన ఉద్యోగులు రవికుమార్ ను ఘనంగా సత్కరించారు. వివాద రహితుడుగా పేరొందిన రవికుమార్ సేవలను ప్రిన్స్ పాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి కొనియాడారు. బదిలీపై వెళు తున్న తాను మంథని కళాశాలకు సంబందించిన యూనివర్శిటీ స్థాయిలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని రవికుమార్ అన్నారు. కళాశాలను వదిలీ వెళు తుంటే కుటుంబసభ్యులను కోల్పోతున్నట్టుగా ఉందనే భాధను రవికుమార్ వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిఇఇ సతీష్ కుమార్, లైబ్రర్ ఇంచార్జ్ రమణ, ఏఆర్ కిషన్, పింగిళి కృష్ణారెడ్డి, పరిపాలనాధికారి సుమన్, మెస్ కాంట్రాక్టర్ జక్కుల రామన్న, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మహిళా ప్రాంగణాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి...

**కరపత్రం శంకర పట్నం జనవరి 18**
మహిళా ప్రాగణాన్ని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సందర్శించారు. కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని దుర్గాబాయి దేశ్ముఖ్ మహిళా ప్రాంగణాన్ని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం సందర్శించారు. ఈ సందర్శన సందర్భంగా ఆయన ప్రాంగణంలో ఉన్న వివిధ భవనాలను, కుట్టు శిక్షణ కేంద్రాన్ని పరిశీలించి సౌకర్యాలపై ఆరా తీశారు.అనంతరం ప్రాంగణ అభివృద్ధిపై ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రాంగణ అభివృద్ధికి గతంలో చేపట్టిన పనుల ప్రగతి గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే నూతనంగా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపైన కూడా ఆయన సంబంధిత అధికారులతో చర్చించారు. ప్రాంగణంలో పిచ్చిమొక్కలు గుబురుగా పెరిగి ఉండటం గమనించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి జేసీబీ సహాయంతో పిచ్చిమొక్కలను తొలగించే చర్యలు వెంటనే చేపట్టారు.





ప్రాంగణంలో అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి...ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రాంగణం మరింత అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. మహిళా ప్రాంగణాన్ని సక్రమంగా నిర్వహించడం ద్వారా మహిళల శిక్షణా కేంద్రాల అభివృద్ధితోపాటు వారి ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు,తోడ్పడతామన్నారు. ఈ ప్రాంగణం ఒక నూతన ఆర్థిక అభివృద్ధి కేంద్రంగా అవతరించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళల అభివృద్ధి, శిక్షణ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం లక్ష్యంగా అనేక చర్యలు తీసుకోనున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు కుంట రాజేందర్ రెడ్డి,పులి కృష్ణ, బుధారపు శ్రీనివాస్, పోలు రమేశ్, పోలు రాము, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు సరికొత్త నిర్వచనం నేర్పిన నేత ఎన్టీఆర్ ....

**- తెలుగు ప్రజల ఆరాధ్య కథానాయకుడు... ఎన్టీఆర్..**
**- పేదల సంక్షేమం కోసం నిరంతరం తపించిన నేత**
**- ఎన్టీఆర్ కు భారతరత్న ప్రకటించాలి....**

**కరపత్రం శంకరపట్నం జనవరి 18**
పోలాడి రామారావు....రాజకీయాలకు సరికొత్త నిర్వచనం చెప్పిన నేత దివంగత మహాదేవత నందమూరి తారక రామారావుఅని రైతు, ప్రజాసంఘాల జాతీయ నాయకుడు పోలాడి రామారావు అన్నారు.శనివారం కరీంనగర్ లోని సంఘ కార్యాలయంలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఎన్టీఆర్ చిత్రపటానికి నాయకులతో కలిసి పోలాడి రామారావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ, తెలుగు వాడి ఆత్మ గౌరవం కోసం తెలుగు దేశం పార్టీని స్థాపించి ప్రాంతాలు వేరైనా తెలుగు వారంతా ఒక్కటేనని చాటి చెప్పి,9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి ప్రభంజనం సృష్టించారని,ఎన్టీఆర్తోనే తెలుగువారి సత్తా ప్రపంచానికి తెలిసిందన్నారు. సంక్షేమానికి నాంది పలికిన నాయకుడు ఎన్టీఆర్ అని.. ఎన్టీఆర్ అంటే సినీ, రాజకీయ రంగంలో ప్రభంజనం, ఒక సంచలనం , తెలుగు వాడి విశ్వరూపం . వెండి తెరపై రారాజుగా వెలుగొందిన నటనా ప్రావేణ్యుడు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో తాము ముందుకు సాగుతామన్నారు.స్వర్గీయ ఎన్టీ రామారావు గొప్ప సంస్కరణవాది అని, రాజకీయాల్లో నవశకానికి నాంది పలికారని పేర్కొన్నారు. పురాణ పాత్రలలో పరకాయ ప్రవేశం చేసి ప్రజలను మెప్పించిన మహానటుడని కొనియాడారు. ఎన్టీఆర్ అంటే తెలుగు వారి గుండె చప్పుడని ఆయన పేర్కొన్నారు. రాజకీయాల్లోకి అడుగుపెట్టి నవశకానికి బాటలు వేసి సమ సమాజ స్థాపనకు కృషి చేశారని చెప్పారు. దేశ రాజకీయ ముఖ చిత్రాన్నే మార్చేశారని, నిరంకుశ రాజకీయాలకు ఎదురొడ్డి నిలిచారని రామారావు కొనియాడారు. 1984 లో మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ హత్యానంతరం జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ప్రతిపక్షాలు అన్ని తుడుచుకు పెట్టుకొని పోయి బీజేపీ కేవలం రెండు లోకసభ సీట్లకు అందులో ఒకటీ టీడీపీ మద్దతు తో హన్మకొండ స్థానం గెలుపొందగా కాంగ్రెస్ పార్టీ 400 కు పైగా సీట్లలో గెలిచి అతిరథ మహారథు ప్రతిపక్ష నాయకులను మట్టి కరిపించగా ఎన్టీఆర్ ఆధ్వర్యంలోని తెలుగు దేశం పార్టీ రాష్ట్రం లో 30 లోక్ సభ స్థానాలు గెలుచుకుని లోకసభలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ గా ప్రముఖ పాత్ర వహించి దేశ రాజకీయాల్లో సంచలనం సృష్టించి తెలుగు వాడి సత్తాను ఎన్టీఆర్ ఎలుగెత్తి చాటారని ఇది తెలుగు వారికి గర్వ కారణమని పోలాడి పేర్కొన్నారు.బడుగు బలహీనర్గాల్లో, యువతలో రాజకీయ చైతన్యాన్ని తెచ్చి, రాజ్యాధికారం లో భాగస్వామ్యం కల్పించి, నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్ అని రామారావు అన్నారు.
సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి ఆయన అని గుర్తు చేశారు. పేద ప్రజలకు కూడు ,గూడు, గుడ్డ ఇవ్వడమే అధికార పరమావధిగా ఆయన భావించారని చెప్పారు. అన్ని వర్గాలకు మంచి చేయాలనే తపనే ఎన్టీఆర్ ను మహోన్నత వ్యక్తి గా తీర్చి దిద్దిందన్నారు.దేశంలోనే మొదటి సారి సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టి, సంక్షేమం తో పాటు పాలనా సంస్కరణలు అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ప్రజల వద్దకే పాలన ఇందుకు నిదర్శనం అన్నారు.రాష్ట్రంలో



ఎన్నో ఏళ్లుగా వేళ్ళూనుకుపోయిన పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేసి సామాన్య జనులకు ఎన్టీఆర్ ఎంతో మేలు చేకూర్చారని చెప్పారు.
తాలూకా, పంచాయతి సమితిలను రద్దు చేసి, రెవెన్యూ, మండల వ్యవస్థ ప్రవేశ పెట్టి ప్రజలకు ఎంతో మేలు చేకూర్చారని కొనియాడారు.
మొట్ట మొదటి సారిగా రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ, ఎస్సీ,ఎస్టీ, మహిళలకు రాజకీయ రిజర్వేషను ప్రవేశ పెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఉద్యోగాల్లో మహిళకు రిజర్వేషన్లు కల్పించి,ఆస్తిలో వారికి సమాన హక్కుల ను కల్పించిన ధీశాలి ఎన్టీఆర్ అని చెప్పారు. రాష్ట్ర సర్వతో ముఖాభి వృద్ధికి, రైతాంగ,బడుగు బలహీనవర్గాల సంక్షేమానికి అవిశ్రాంత కృషి చేసిన ఎన్టీఆర్ గారిని స్మరించుకుంటూఘనంగా నివాళులు అర్పిస్తూ
ఎన్టీఆర్ గారికి భారత రత్న అవార్డు ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వానికి పోలాడి రామారావు విజ్ఞప్తి చేశారు.

# సి.ఎన్.సి.ఓ.ఎ. లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా బొమ్మల కొలువు వేడుకలు

**కరపత్రం రామగిరి ప్రతినిధి జనవరి 18**

రామగుండం-3 & అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక సి.ఎన్.సి.ఓ.ఏ. క్లబ్ నందు రామగుండం-3 ఏరియా సేవా, లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు అలివేణి సుధాకర రావు, విజయలక్ష్మీ వెంకటేశ్వర్లు గార్ల అధ్యక్షతన బొమ్మల కొలువు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) అండ్ ప్లానింగ్, పర్సనల్ జి.వెంకటేశ్వర రెడ్డి సతీమణి సునీత వెంకటేశ్వరరెడ్డి హాజరయ్యారు. వేడుకలలో భాగంగా ముందుగా వారు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు ప్రజల సాంప్రదాయంగా నిర్వహించే ఈ బొమ్మల కొలువు వేడుకలు ఇప్పటికీ ఏ మాత్రం వన్నె తగ్గకుండా మహిళలందరూ ఉత్సాహంగా నిర్వహించుకోవడం చాలా సంతోషమని అన్నారు. ఇది మన పూర్వీకులు ఇచ్చినటువంటి గొప్ప సాంప్రదాయమని, దీనిని భవిష్యత్ తరాల వారికి కూడా అందజేయడం మనందరి బాధ్యత అని అన్నారు. తద్వారా సంస్కృతి, సాంప్రదాయాలు చిరకాలం వర్ధిల్లుతాయని అన్నారు. ప్రస్తుత జీవన శైలిని దృష్టిలో ఉంచుకుని, ఇలాంటి సంప్రదాయాలను కొనసాగించడం ద్వారా ముందు తరాల వారు






సన్మార్గంలో నడుస్తారన్నారు. ఇలాంటి వేడుకల్లో పాల్గొనేందుకు పిల్లలను, తోటి మహిళలను ప్రోత్సహించాలన్నారు. ఈ వేడుకలలో భాగంగా ఎంతో ఉత్సాహంగా పాల్గొని, వివిధ రకాల బొమ్మలను చక్కగా అలంకరించిన మహిళలందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ సంవత్సరం వేడుకలలో ప్రత్యేకంగా ప్రకృతి సోయగాల నడుమ కొలువైన ఏడుకొండల వెంకన్న నేపథ్యంతో చేసిన అలంకరణ అందరినీ ఆకట్టుకుందన్నారు. ఇదే ఉత్సాహంతో మున్ముందు మరిన్ని వేడుకలు ఘనంగా నిర్వహించాలని కోరారు. బొమ్మల కొలువులో భాగంగా గోదా కల్యాణం ఘట్టం, ఆదివరాహ స్వామి, లక్ష్మీనరసింహా స్వామి, వినాయకుడు, కృష్ణుడు, తదితర దేవీ దేవతల విగ్రహాలు మరియు ఇతర అలంకరణలు అందరినీ ఆకట్టుకున్నాయి. అంతేకాకుండా క్లబ్ పరిసరాలలో వేసిన రంగవల్లులు, పల్లె ప్రజల జీవన విధానాన్ని తెలియజేసే వివిధ ఏర్పాట్లు ఆవరణకు అందాన్ని తెచ్చిపెట్టాయి.
పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణులను కాపాడటం లాంటి అంశాలతో ఏర్పాటు చేసిన బొమ్మలు అవగాహన కల్పించేలా ఉన్నాయి. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో లేడీస్ క్లబ్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతులను ప్రధానం చేసారు.ఈ కార్యక్రమంలో ఆర్జీ-1,2 ఏరియాల సేవా అధ్యక్షురాల్లు అనిత లలిత్ కుమార్, వనజా వెంకటయ్య, లలితా గుప్త, లేడీస్ క్లబ్ కార్యదర్శి సి.హెచ్.గీతారాణి, సంయుక్త కార్యదర్శి హరిణి, కోశాధికారి ప్రసూన, కమిటీ సభ్యులు లావణ్య, నిఖిత , కోమలి లతో పాటు లేడీస్ క్లబ్ సభ్యులు, సేవా సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీపాద ట్రస్ట్ ద్వారా క్రీడలను ప్రోత్సహిస్తాం.

**- శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శీను బాబు.**

**కరపత్రం రామగిరి ప్రతినిధి జనవరి 18.**
శ్రీపాద ట్రస్టు ద్వారా మంథని నియోజకవర్గంలో క్రీడలను ప్రోత్సహిస్తామని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిళ్ల శీను బాబు అన్నారు. శనివారం
శ్రీ పాద స్మారక క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు శ్రీను బాబు అందజేశారు. శనివారం రామగిరి మండలంలోని సింగరేణి సంస్థకు చెందిన రాణి రుద్రమదేవి స్టేడియంలో రామగిరి మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో అజాతశత్రువు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసనసభాపతి గౌరవ శ్రీ శ్రీపాద రావుస్మారకార్థం నిర్వహించారు. మంథని డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ కు హాజరై టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకొని మ్యాచ్ ను ప్రారంభించగ టాస్ గెలిచి బాటింగ్ ఎంచుకున్న అల్ రహీం టీం 12 ఓవర్లలో 96 పరుగులు చేయగా తదుపరి బాటింగ్ చేసిన బోయిన్ పేట్ శివ టీమ్ 46 పరుగుల వద్ద ఓవర్లు ముగిసే సరికి 50 పరుగుల తేడాతో ఓడిపోయింది విజేతలు గా నిలిచిన అల్ రహీం టీముకు బహుమతులు దుద్దిల్ల శ్రీను బాబు మొదటి బహుమతి 30016 రూపాయలు
రెండోవ బహుమతి 15016 క్రీడాకారుల బహుమతి ప్రదానం చేసారు .
-యువత చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తూ కన్నవారికి పుట్టిన గ్రామానికి మంచి పేరు తీసుకరావాలని శ్రీను బాబు అన్నారు. క్రీడల్లో గెలపోటములు సహజమని అన్నారు. అలాగే రానున్న రోజుల్లో మరిన్ని క్రీడలు నిర్వహించడం జరుగుతుందని గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడమే కర్తవ్యం అని అన్నారు.





ఈ కార్యక్రమంలో తోట చెంద్రయ్య,ఆరెల్లి కొమురయ్య గౌడ్,బర్ల శ్రీను,మోత్కూరు అవినాష్ గౌడ్,కాటం సత్యం,ముస్త్యాల శ్రీనివాస్, కొరకొప్పుల తులసి రామ్ గౌడ్,కోట రవీందర్ రెడ్డి,కొప్పులు గణపతి,దాసరి శివ,తీగల సమ్మయ్య,బంకు మల్లేష్,బోగే సంజీవ్,మట్ట రాజకుమార్,గాజు రఘుపతి,అంజి,తదితరులు పాల్గొన్నారు.